# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.12.09.2017.**

## ఇంటిలో ఒంటరిగా ఉన్న మహిళపై దోపిడీకి పాల్పడిన నిందితుడి అరెస్ట్

**రూ.1 లక్ష విలువ చేసే బంగారు నాంతాడు మరియు రూ.50 వేలు విలువైన బైక్ స్వాధీనం**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.12.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, ఒన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ వద్ద గల గోల్డు షాపుల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితుడు గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో శ్రీనగర్ కాలనీ, రోడ్డునెంబర్-4లో, ది.21.08.2017న మధ్యాహ్నం 1.30 గం॥ల సమయంలో ఒక ఇంటిలో వంటరిగా ఉన్న మహిళ మెడలోని బంగారు నాంతాడును బలవంతంగా, దౌర్జన్యంగా దోపిడీకి పాల్పడినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్దనుండి **<u>రూ.1 లక్ష విలువ చేసే 32 గ్రాముల బంగారు నాన్‌తాడు మరియు రూ.50 వేల విలువైన మోటారు బైక్‌ను</u>** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, గన్నవరం, కొత్తపేటకు చెందిన సగ్గుర్తి సుబ్బయ్య అలియాస్ సుబ్బారావు (35 సం॥) కూరగాయల దుకాణం నందు కూలిపని చేస్తూ తనకున్న చెడు వ్యసనాలకు తేలికగా డబ్బులు సంపాదించాలని తను సంపాదించిన సంపాదన సరిపోక ఏదైన నేరం చేద్దామనుకున్నాడు. ఈ క్రమంలో ది.21.08.2017న మధ్యాహ్నం 1.30 గం॥ల సమయంలో ఒక ఇంటిలో వంటరిగా ఉన్న మహిళను ముందుగా గమనించి ఎవరూ చూడకుండా ఇంటిలోకి ప్రవేశించి, మహిళ మెడలోని బంగారు నాంతాడును బలవంతంగా, దౌర్జన్యంగా లాక్కుని దోపిడీకి పాల్పడినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్దనుండి రూ.1 లక్ష విలువ చేసే 32 గ్రాముల బంగారు నాన్‌తాడు మరియు నేరానికి ఉపయోగించిన రూ.50 వేల విలువైన మోటారు బైకును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.12.09.2017న సి.సి.యస్. పోలీస్‌వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, ఒన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ వద్ద గల గోల్డు షాపుల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న సగ్గుర్తి సుబ్బయ్య అలియాస్ సుబ్బారావు (35 సం॥) అరెస్ట్ చేసి, అతని వద్దనుండి రూ.1 లక్ష విలువ చేసే 32 గ్రాముల బంగారు నాన్‌తాడు మరియు నేరానికి ఉపయోగించిన రూ.50 వేల విలువైన మోటారు బైకును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --